# అభిమానము చూపుట యొక్క చెడు

## Evil of Favoritism

**వాక్యభాగము:** యాకోబు 2:1-13.

**I.** మాట ధ్యానము: 1-9 వచనాలు

1. 1. వ. వచనము. NIV లో "అభిమానము చూపుట" (favoritism), మరియు KJV లో "మోమాటము చూపుట" (respect of persons), prosopol- emptes అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినవి. ఇది ఒక క్రియ. రెండు మాటల పదం. (1) pro sopon= ముఖము లేక వ్యక్తి అని అర్థం, (2) lambano= పట్టుకొనియుండు. అదేమాట అపొ. కార్య. 10:34; రోమా 2:11; ఎఫెసీ. 6:9 మరియు కొలొస్స. 3:25లో వాడబడినది.
2. 2. వ. వచనము. కూడుకొనుట లేక సభ అను మాట sunagoge అనుగ్రీకు మాట నుండి వచ్చినది. దాని అర్థం వ్యక్తుల సభ. యూదులు కూడుకొను స్థలము సినగోగు (synagogue)
3. 4. వ. వచనము.
    - ఎ. వేరు చేయుట (discriminate) లేక పక్షపాతము (partial), గ్రీకు diakrino, అర్థం విడదీయు, వేరుచేయు, తీర్పుతీర్చులేక నిర్ణయించు (రెండు మాటల పదము: (1) dia= విడిగా (asunder), (2) krino= తీర్పు తీర్చుటకు (to judge). అక్షరార్థముగా ఒకరితో విరోధము కలిగియుండుట, ఒకని మనస్సులో విడిపోయిఉండుట.
    - బి. ఆలోచనలు (thoughts), "dialogismos" నుండి తర్జుమా చేయ బడినది. మొదటి భాగము dia= విడిపోవుట (separation)రెండవ భాగము logismos= తర్కించుట (a reasoning); అంటే, అంతర్గత తర్కము లేక ఉద్దేశము. ఈ సందర్భములో "ఆలోచనలు" చెడు ఉద్దేశాలతో, న్యాయాధిపతి (తీర్పు తీర్చు వాడు) అవుతాయి (అంటే ఆలోచనలు తీర్పు తీరుస్తాయి).

**II. పాఠము:**

ఇప్పుడు చెప్పబోయేది మన గత పాఠము నుండి తీసికొనిన భాగము. "మన మెవరము అనేది మన ప్రవర్తన యొక్క ఫలితము-మన గుర్తింపు. అబద్ధికులు అబద్ధ మాడతారు, దొంగలు దొంగిలిస్తారు (మార్కు 7:20-23). దేవుని పిల్లలు అబద్ధమాడరు, దొంగతనం చేయరు." దేవుని కుమారులు చేయని మరొక అభ్యాసమును జత చేయుట ద్వారా యాకోబు ఈ పాఠానికి వాక్య భాగాన్ని తెరుస్తున్నాడు, "మహిమస్వరూ పియగు మన ప్రభువైన యేసుక్రీస్తునందలి విశ్వాసులు," పక్షపాతము లేక అభిమా నము చూపించరు. NIV.

లోక రాజ్యములో "బాగా వ్యాపించిన చెడులలో" ఒకటి "మోమాట పడుట" KJV. దురదృష్టవ శాత్తు అది సాంఘికముగా అంగీకరింపబడినది. క్రైస్తవేతరుల గృహములో పెంచబడిన క్రైస్తవులు అనుకూల (passive) తర్ఫీతుకాలములో వారి "మంచి చెడుల జాబితా"లో ఈ సంస్కృతి చెక్కబడి నది (embedded). ఈ కారణ మును బట్టే సంఘసభ్యులు కొన్ని సార్లు ఎరిగియుండియు, అభిమానం చూపుటను అభ్యసిస్తారు. తన పత్రిక గ్రహీతలకు ఈ సమస్య ఉందని యాకోబు ఆలోచించినట్లు కనిపిస్తుంది. ఎందుకంటె, అతడు దానిని చెడుగా చిత్రించాడు. ఇవ్వబడిన పరిస్థితులలో లేక మనమున్న పరిస్థితులలో క్రైస్తవుడు పాపము చేయటం ఒక ఎత్తయితే, యాకోబు చెబుతున్న లోతైన సమస్య చెడును అభ్యసించటం, చెడు అయినటువంటి పాపాన్ని కూడ వారుఅభ్యసిస్తున్నారు. చెడు పాపాలు ఇతరులను గాయపరుస్తాయి. అభిమానము చూపుట అభ్యసించుటను, దేవుడు చూచిన విధానములో వారు చూడలేదు. అతి తీవ్రమైన సమస్య దీనిలో అర్థం చేసికొనబడుతుంది. దాని గురించి ఆలోచించుటలో దోషులైన గ్రహీతలను కదలించుటకు అతడు ఈ వాక్య భాగములో చాలా కష్టపడుతున్నాడు. గ్రహీతలు వారి పాపమును తెలిసికొనునట్లు చేయుటలో అతని పద్ధతి క్రిందివ్వబడినది:

1. అతడు ఇతరుల వ్యవహారములో జోక్యము చేసికొను కథను ఉపయోగిం చినాడు, అది మన అందరకు సంబంధించినది (1-4 వచనాలు).
2. క్రీస్తు శరీరములోని సభ్యులలో ఒక సభ్యునిపై మరొకనికి సభలో కూర్చొను స్థలముల ఏర్పాటులో అధిక్యత నిచ్చు అలవాటుగల క్రైస్తవులను "దురాలో చనలతో విమర్శచేయు వారిగా" గుర్తించినాడు (2:4).
3. యేసు తన యూదా శ్రోతలకు, "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనముల నైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" మత్తయి 5:17 అని చెప్పినాడు. క్రొత్త నిబంధనలో అదెలా సంభవిస్తుందో ఆయన బోధించాడు (మత్తయి 5:21). "ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవి" మత్తయి 22:37 -40 అని యేసు చెప్పాడు. యాకోబు దానిలో రెండవ ఆజ్ఞను సూచించి, దానికి తన ఉద్దేశాన్ని ఇలా జత చేశాడు, "మీరు పక్షపాతముగల వారైతే, ధర్మశాస్త్రము వలన అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు" 2:9.
4. అలంకారిక సంబంధమైన యాకోబు ప్రశ్నలు, వారి ప్రవర్తనకు సంబంధించి నవి. ఎవరైతే వారిని అణగద్రొక్కుతున్నారో వారి పట్లే వీరెందుకు అభిమానం చూపిస్తున్నారు. (6, 7 వచనాలు)? ఈ కథలో ఎవరినైతే వీరు మంచి స్థానాలిచ్చి అభిమానిస్తున్నారో వారే వీరిపై నిందలేసి నిరాదరిస్తుండటం పరిహా సముగా కనిపిస్తుంది.

కొందరిలా అడుగవచ్చును, “మురికి బట్టలు కట్టుకొనిన వ్యక్తిని, అతను కూర్చొనిన ఆసనమును, “ప్రశస్తవస్త్రములు, బంగారు ఉంగరం ధరించిన” వ్యక్తికి ఇవ్వమని అడగటం దురాలోచనలను ఎలా ప్రోత్సాహిస్తుంది?” పేతురయితే, “అందరిని సన్మానిం చుడి” 1 పేతురు 2:17 అని చెప్పలేదా? లోకములోని ప్రజలు చాలా మంచిదనుకొనిన చెడును గూర్చి యాకోబు మాట్లాడుతున్నట్లు మనమర్థం చేసికొనవలెను. దేవుని ప్రజలు కొందరు లోక దృక్పథాన్ని అలవరచుకొంటున్నారు; కాబట్టి, ఈ అభ్యాసముపట్ల సంఘము “ఆత్మశోధన” మరియు ప్రార్థనా పూర్వకమైన ఆలోచన ఇవ్వాలని అతడు కోరుకొంటున్నాడు. మన ఉద్దేశాలపై ఆధారపడి మన ప్రవర్తన చెడిపోయిన సందర్భములో, మన ఆలోచనలను మనం జాగ్రత్తగా పరీక్షించుకొనవలసిన అవసరం ఉంది (1 కొరింథీ. 13:3; 2 కొరింథీ. 13:5). క్రైస్తవులు ప్రతి వ్యక్తిని ఎలా చూస్తారు అనేది గూఢమైన సంగతి. దేవుని దృక్పథము/అభిప్రాయం క్రిందివ్వబడినది.

*దీనితో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికెగా పుట్టిన మనుష్యులను శపింతుము* — *యాకోబు 3:9*

బేధములు చూపుట “మనుష్యులను శపించుట” యొక్క మరొక రూపము. తీర్పు తీర్చబడిన వ్యక్తి గాయపరచబడతాడు. ఎందుకంటె, చెప్పబడిన మాట అతని ఆమె యోగ్యతకు సంబంధించి నదైయుంటుంది. తరగతి (విభజన) పద్ధతి ప్రజలు తమ్మును తాము సరిగా ఎంచుకొనుటను నాశనంచేస్తుంది. అది దేవునికి కూడ అవమానమే. ఎందుకంటె, ప్రతి వ్యక్తిలోని ఆత్మ దేవుని స్వరూపములో ఉంటుంది. ఇంతేకాకుండ, ప్రతి మనిషి యొక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చినది (హెబ్రీ. 12:9).

లోక సంస్కృతి అభిమానం చూపుటను స్వేచ్ఛగా అభ్యసిస్తున్నప్పటికి, “మీ మనస్సులలో బేధములు పెట్టుకొని మీరు దురాలోచనలతో విమర్శ చేసిన వారగుదురుకారా?” 2:4 అని యాకోబు ఎందుకు అడిగినాడో మనమర్థం చేసికొన వచ్చును. మనకు మనం జవాబివ్వవలసిన ప్రశ్న ఏమంటే: నా ప్రవర్తన నా విశ్వాసానికి ఆధారంగా ఉందా? ఇప్పుడు మనం మన విశ్వాసాన్ని పరీక్షిస్తూ ప్రారంభిచవచ్చును. “మహిమా స్వరూపియైన మన ప్రభువైన యేసు క్రీస్తు పేదవారి కంటె ధనికులను ఎక్కువ అభిమానిస్తాడా?” అని మనం అడుగవచ్చును. విశ్వాసులమైన మనలను మన విశ్వాస విషయములో సవాలు చేస్తూ యాకోబు వాక్యభాగాన్ని ప్రారంభించాడు (2:1). మహిమ స్వరూపియగు మన ప్రభువు యొక్క పనిని గూర్చి మన విశ్వాసం ఏమిటి? దయచేసి లూకా 4:18, 19లో ఆయన పనిని గురించి చెప్పిన మాట చూడండి. అప్పుడు,ఇప్పుడు యేసుపని, విశేష ఆధిక్యత కలిగిన వర్గం వారి కొరకు తరచుగా అగ్రపీఠములు అడిగే ప్రజలకు సువార్త ప్రకటించుటమే. లోకములో మరియు సంఘములో ప్రజలందరిని దేవుడు ఎలా చూస్తాడో అను దానిలో మన విశ్వాసమును గూర్చి ఈ వాక్య భాగములో ప్రశ్న అడుగబడినది. యాకోబు గ్రహీతలను (మరియు మనలను) మన విశ్వాసముతో మన ప్రవర్తన అణుగుణముగా ఉందా అని అడుగుచున్నాడు (2:18). మహిమ స్వరూపియైన మన ప్రభువైన యేసు క్రీస్తునందు, విశ్వాసము మరియు అభిమానము చూపుటను అభ్యసించుటకు మధ్య లోపించిన అణుగుణ్యతను సంఘము అర్థము చేసికొనునట్లు అతడు సహాయం చేస్తున్నాడు.

అభిమానానికి సంబంధించిన అంశము మన సహజావసరతల యొక్క వెలుగులో కూడా చర్చించబడినది. దయచేసి మూడవ పాఠములోని ఉపోద్ఘాతమును మరియు అవలోకనం (pre-view)ను తిరిగి చదవండి. “మోమాటపడుట” లేక “అభిమానము చూపించుట” అను అభ్యాసము కొరకైన ఉద్దేశము, మన సహజ అవసరతలను తృప్తిపరచుకొనుటకొ లేక ఒకవేళ మహిమ కొరకో అయితే, అది మన అంతర్ మనస్సాక్షి ప్రయత్నంకావచ్చును. ఈ అవసరతల తృప్తి కొరకు మనకు బలమైన మరియు ఆరోగ్యకర మైన ఆజ్ఞ ఉన్నది, అయినప్పటికి, అభిమానము చూపించు అభ్యాసము చెడ్డది. మానవ జాతిని గూర్చి దేవుని దృక్పథమునకు అది వ్యతిరేకము. అతని నీతి యొక్క అభ్యాసానికి అది ఎదురు నిలుస్తుంది.

యాకోబు 2:8-13లో “మోమాటము చూపించుట” లేక “అభిమానము చూపించుట” అను పాపమును యాకోబు ఇంకా ఖండిస్తుండగా, అతడు గ్రహీతలను ఇతర ఆలోచనలో పనికలిగి యుండునట్లు చేశాడు. అతడు లేఖనములో చెప్పబడిన “నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము” అను రాజసంబంధమైన (royal) ఆజ్ఞను  ఆలోచించమని వారికి చెప్పినాడు (2:8). రాజసంబంధమైన (royal) అనుమాట basili- kos అను గ్రీకు మాట నుండి-తర్జుమా చేయబడినది. దాని అర్థం “రాజునకు సంబం ధించినది.” “అనేక మంది కుమారులను మహిమకు తెచ్చుటకు” హెబ్రీ.2:10, దేవుని రాజ్యము యొక్క నిర్దిష్ట అవస్థలపై యేసు ఒక నియమాన్ని ఇచ్చాడు. ధర్మ శాస్త్రములో ప్రవీణుడైన ఒక పరిసయ్యుడు, ఈ ప్రశ్నతో యేసును శోధించాడు. “బోధకుడా, ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏది?” మత్తయి 22:36. అభిమానము చూపించు అభ్యాసము యొక్క చెడుకు సంబంధించి, యాకోబు యేసు జవాబులో కొంతభాగాన్ని సూచించాడు. “నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము” అప్పుడతడు తన ఉద్దేశాన్ని ఇలా తెలిపాడు, “మీరు పక్షపాతము గలవారైతే, ధర్మశాస్త్రమువలన అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు” 2:9.

మత్తయి 5:17-20లో యేసు చేసిన సూచననే, యాకోబు సూచిస్తూ తన ముగింపును అనుసరించాడు. యేసు ధర్మశాస్త్రమును, ప్రవక్తల వచనములను నెర వేర్చుటకు ఎలావచ్చాడో వివరించాడు. “శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర

సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని," క్రైస్తవులు మోషే ధర్మశాస్త్రము నుండి విడిపింపబడి నారు (రోమా 8:4). ఈనాడు విశ్వాసులైన క్రైస్తవుల జీవితాలలో ధర్మశాస్త్రము యొక్క "నీతివిధి" ఎలా నెరవేర్చబడు తుందో దానిని గూర్చిన యేసు బోధను గ్రహీతలు అర్థముచేసికొనినారు (మత్తయి 5:21-48). యాకోబు 2:8-12ను సరిగా చదువుటకు వారేమి అర్థము చేసికొనినారో దానిని మనం అరము చేసికొనవలసిన అవసరం ఉన్నది. గ్రహీతలకు ఏమి తెలుసో అది తెలియని వారు, దానిని పట్టుకొనుటకు ఇతర లేఖన భాగాలు చదవాలి. ఈ పాఠానికి జతచేయుటకు ఈ పఠనం చాలా కలిగి ఉంది (involved).

ఈ గ్రంథము నుండి మనం పట్టుకొనవలసిన కొన్ని వేదాంత సూచనలున్నాయి. మొదటిది, శారీరక ఇశ్రాయేలీయులు పది ఆజ్ఞలు ఎలా పాటించాలని చెప్పబడ్డారో అలానే క్రైస్తవులు వాటిని పాటించుట ద్వారా జీవించాలని యాకోబు చెప్పటం లేదు. రెండు, మత్తయి 22:37-40లో యేసు పొందుపరచిన రాజసంబంధమైన ఆజ్ఞ (royal law) లో దేవుని కొరకు మరియు మనిషి కొరకు అయిన ప్రేమ ముఖ్యమైన సంగతి. ఆత్మీయంగా ఎదుగుతున్న క్రైస్తవులలో ఇది విశ్వాసపు స్థితి. దేవునికి మరియు తోటి మనుష్యులకు సంబంధించి పది ఆజ్ఞల యొక్క విధులను మనం నెరవేరుస్తాము. ఇదంతా క్రీస్తు ధర్మశాస్త్రమైన క్రొత్తనిబంధనలో పొందుపరచబడినది (గలతీ. 6:2; రోమా 8:1, 2; హెబ్రీ. 10:6). "స్వాతంత్ర్యము నిచ్చు నియమము" యాకోబు 2:12 ఇదే. మనము అభివృద్ధి చెందుటకు ఎలా సృష్టించబడినామో ఇది వివరిస్తుంది.

**III. చర్చ:**

1. "మీరు పక్షపాతముగలవారైతే" 2:9

   "సరాసరి కన్న తక్కువ వేతనం" పొందుతున్న వ్యక్తిని లోక సమాజాలు చూచు పద్ధతిని అదే వ్యక్తి విశ్వాసి అయితే ఆ వ్యక్తిని దేవుడు చూచే పద్ధతితో దయచేసి పోల్చండి.

2. 5-7 వచనాలలో యాకోబు గ్రహీతలను అనేక ప్రశ్నలు అడిగాడు.

   ఎ. ఈ ప్రశ్నలకు, ఈ క్రైస్తవులకు జవాబు తెలుసని నీవనుకొంటున్నావా? నీ జవాబు "అవును" అయితే, ఈ ప్రశ్నలు అడుగుటలో యాకోబు యొక్క ఉద్దేశాన్ని వివరించుము.

   బి. 6. వ. వచనములో యాకోబు వారిపై నిందమోపిన పాపమును క్రైస్తవులు ఉద్దేశ పూర్వకంగా చేశారని నీవనుకొంటున్నావా? కాకపోతే, వారి సమస్య ఏమిటి?

3. దేవుడు "పక్షపాతము లేకుండ" ప్రజలను చూస్తాడని మనమర్థం చేసికొన్నాము."లోకస్తులు" ప్రజల విలువను నిర్ణయించుటకు సాంఘిక అంతస్తు లను ఏర్పాటుచేసి కొన్నట్లు మనము గమనించాము.

   యాకోబు 3:9ని ఆధారం చేసికొని క్రైస్తవులు తోటి క్రైస్తవుల విలువను ఎలా నిర్ణయిస్తారు?

4. దయచేసి క్రింది వాక్యములను ఆలోచించుము: క్రైస్తవులముగా మన విశ్వాసము ఇది:

   ఎ. మహిమ స్వరూపియైన మన ప్రభువైన యేసుక్రీస్తు క్రొత్త నిబంధనలో క్రైస్తవులకు "రాజసంబంధమైన ఆజ్ఞ (royal law)ను ఇస్తున్నాడు (యాకోబు 2:8; హెబ్రీ. 8:10).

   బి. "కార్యసిద్ధి కలుగజేయు విశ్వాసము" పై ఆధారపడి నీతిమంతులుగా తీర్చబడు కృపను కూడ ఆయన మనకిస్తున్నాడు (యాకోబు 2:20-24).

   సి. ఈ దీవెనలు వారి సాంఘిక స్థితికి సంబంధం లేకుండ క్రైస్తవులందరూ పరిపక్వత చెందుటకు ఉద్దేశింపబడినవి; అంటే, లోకములో వారున్న స్థితిని దేవుడు కాక లోకమే నిర్ణయించినది. యివి న్యాయమైన మాట లేనా?

5. దయచేసి యాకోబు 2:2-4 మరల చదవండి. ఒకవేళ, ఒక సంఘ కూడికలో హాజరయ్యే సభ్యుల కన్నా కుర్చీలు లేక వరుసలు తక్కువగా ఉన్న సభలో నిన్ను నియమించారను కొందాము. యాకోబు ఖండించిన కూర్చొనే విధానాన్నే నీవు ఉపయోగించావనుకొందాము.

   ఎ. సమస్య ఎక్కడ ఉంది? నీ లోపట లేక బయటా? ఇలా కొనసాగుతున్న పరిస్థితులలో క్రైస్తవుల విశ్వాసము మరియు వారి ప్రవర్తనకు మధ్య పోరాటాన్ని వివరించుము.

   బి. ఇలా కొనసాగుతున్న పరిస్థితులలో దురాలోచనలతో విమర్శ చేస్తున్న క్రైస్తవులను మహిమ స్వరూపియైన ప్రభువైన యేసుక్రీస్తు ఎందుకు నిందిస్తున్నాడు? "తీర్పు తీర్చువాడగుట" నుగూర్చి మరియు ఈ చెడు వెనుక ఉన్న ఉద్దేశమును గూర్చి దయచేసి వివరించండి.

   సి. ఉద్దేశాన్ని మరియు ఈ సమస్య యొక్క ఎరుగని ఆగాధమును దయచేసి వివరించండి.